19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 15 ఆగస్టు 2025 పేజీలు : 8

## భారీ వర్షాలు దృష్ట్యా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

### ఎస్పీ అశోక్ కుమార్



**చురకలు విలేకరి, ధర్మపురి, ఆగస్టు 14:** భారీ వర్షాలు దృష్ట్యా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. ధర్మపురిలో గోదావరి నది ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ గురువారం ధర్మపురి గోదావరి ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా నది వద్ద ప్రస్తుత నీటి మట్టం, ప్రవాహం వేగం, సేఫ్టీ బారికేడ్లు, రక్షణ చర్యలను పరిశీలించారు. భారీ వర్షాల వల్ల ఎస్సారెస్పీ, కడెం ప్రాజెక్టుల నుండి నీటి ప్రవాహం కొనసాగుతున్న దృష్ట గోదావరి యొక్క నీటి ప్రవాహం ఉదృతంగా ఉంటుందని, గోదావరి నది యొక్క ప్రవాహాన్ని చూడడానికి, నదిలో దిగడం గాని నది వద్ద సెల్ఫీలు, ఫోటోలు తీసుకోవడం చేస్తే ప్రమాదం జరిగే అవకాశం ఉందని, నది వద్దకు వెళ్ళకూడదని ప్రజలకు సూచించారు. ప్రజలు నీటి -2లో

# "లోగుట్టు" పెరుమాళ్ళకే ఎరుక!









**-పార్వతి కోటేశ్వరస్వామి ఆలయంలో ఏం జరుగుతుంది?**

**-దశబ్దాలుగా ఆలయ కమిటీలు పనిచేస్తున్నా లెక్కా "పక్కా" ఉందా?**

**-ఎల్లంపల్లి ముంపుకు గురైన దేవుడి భూముల ప్రభుత్వ పరిహారం ఎంత?. ఎక్కడ?**

**-అభివృద్ధి విరాళాల దాతల వివరాలు ఉష్ కాకేనా?**

**-శాతవాహన రాజధాని కోటిలింగాల అభివృద్ధి పై నిర్లక్ష్యం ఎందుకు? పర్యాటక రంగంగా కోటిలింగాల అభివృద్ధికి నోచుకునేదెప్పుడు.?**

చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఆగస్ట్ 14 : జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాల పవిత్ర గోదావరి తీరంలోని ప్రాచీన పుణ్యక్షేత్రమైన శ్రీపార్వతీ కోటేశ్వరస్వామి ఆలయంతో పాటు తెలంగాణ రాష్ట్రనికే తలమానిక మైన ప్రపంచ వ్యాప్తశాతవాహన చారిత్రక ప్రదేశం,శాతవాహనుల రాజధా నిగా చరిత్ర పుటల్లో కెక్కిన కోటి లింగాలను అటు ఆధ్యాత్మిక, చారిత్రక క్షేత్రంగా అభివృద్ధి చేయాల్సినప్రభుత్వ పాలకు లు, అధికారులు తమకేమి పట్టనట్లు వ్యవహారిస్తూ నిర్లక్ష్యం చేయడం దురదృష్ట కరం. గోదావరి తీరంలోని కోటేశ్వరస్వామి ఆలయం గత కొన్ని దశాబ్దాల -2లో





### ప్రజాస్వామ్యంపై ప్రజలకు

# విశ్వాసం సన్నగిల్లుతుంది

### మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 14:** ప్రజాస్వామ్యం పై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతుందని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి అన్నారు. ఏఐసిసి పిలుపు మేరకు ఓటు చోరీపై గురువారం జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్ నుండి తహసీల్ చౌరస్తా వరకు కొవ్వత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ ఢిల్లీలోని ఎన్నికల కమిషన్ కార్యాలయం ఎదుట ఓటు చోరీపై శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ప్రతిపక్ష ఎంపిలను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ఎన్నికల్లో ప్రధానపాత్ర పోషించేంది ఎన్నికల కమిషన్ అని, ఓటరు లిస్టు తయారు చేసి ఎన్నికలు నిర్వహించాల్సిన ఎన్నికల కమిషన్ పై ప్రజలకు నమ్మకం లేకుండా పోతుందన్నారు. హైద్రాబాద్లో నమోదు చేయబడిన ఓటరు లిస్టులో ఆంధ్ర ప్రాంతానికి చెందిన ఓటర్లు ఇటు తెలంగాణ, అటు ఆంధ్రప్రదేశ్లో ఓట్లు వేస్తున్నారన్నారు. మహారాష్ట్రలో చేర్చబడిన నకిలీ ఓట్లతో ఫలితాలు ప్రభావితమయ్యాయని, ఓటరుగా గుర్తింపుకు 11 -2లో

# ప్రజల సహకారంతోనే అభివృద్ధి

**-ప్రతి ఒక్కరూ మతసామరస్యాన్ని కాపాడాలి**

**-జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 14:** ప్రజల సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని, ప్రతి ఒక్కరూ మతసామరస్యాన్ని కాపాడాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. గురువారం జగిత్యాల పట్టణంలో 41, 42, 43 ,46 వార్డులలో 1 కోటి 30 లక్షలతో అభివృద్ధి పనులకు గురువారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యధిక నిధులు జగిత్యాలకు మంజూరు చేయటం జరిగిందని వెల్లడించారు.150 కోట్లతో జగిత్యాల పట్టణంలో అభివృధి పనులు జరుగుతున్నాయన్నారు. అభివృద్దితో పాటు పచ్చదనం పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు.ప్రజల సహకారంతోనే పట్టణం అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. జగిత్యాల అర్బన్ హౌసింగ్ కాలని మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం 20 కోట్ల నిధులు మంజూరు చేయటం జరిగిందని, అధికారులు త్వరితగతిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. అభివృద్ది పనుల విషయంలో ఆటంకం కలిగించవద్దని, అని ప్రతిపక్షాలను కోరారు. 40 ఇండ్లు కట్టని నాయకులు ఇతర నియోజకవర్గం నుండి ఇక్కడికి వచ్చి 4500 ఇండ్ల మౌలిక వసతులపై మాట్లాడడం హాస్యాస్పదమని -2లో

## భారీ వర్షాలు దృష్ట్యా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

**మొదటి పేజీ తరువాయి...**ఉధృతిని అంచనా వేయకుండా స్నానాలు చేయడానికి నది లోపలికి వెళ్లే ప్రయత్నం చేయవద్దన్నారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, ఆలయ అధికారులు సిబ్బంది ఎల్లప్పుడూ అలర్ట్ గా ఉండాలని, వరద పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని, ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వర్షాల ప్రభావం, వరద పరిస్థితిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై ప్రజలను ఎప్పటికప్పుడు సామాజిక మాధ్యమాల ద్వారా చైతన్య పర్చాలని సూచించారు. ఎస్పీ వెంట ధర్మపురి సిఐ రామ్ నరసింహారెడ్డి, ఎస్ఐ ఉదయ్ కుమార్, ఆలయ చైర్మన్ రవీందర్, ఈవో శ్రీనివాస్, తహసీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు మరియు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ప్రజాస్వామ్యంపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతుంది

**మొదటి పేజీ తరువాయి...**పత్రాల్లో ఆధార్ కార్డు లేకపోవడంతో ఓటర్లు ఎన్నికల కమిషన్పై విశ్వాసం కోల్పోతున్నారని,ఆధార్కార్డుతో ఓటర్కార్డును లింక్ చేస్తే దొంగ ఓట్లను నివారించవచ్చున్నారు. అమెరికా లాంటి దేశంలో ఇప్పటికి ఎన్నికల్లో బ్యాలెట్ వినియోగిస్తున్నారని, ఓటర్లకు విశ్వాసం కల్గించేందుకు తిరిగి ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్ను ఉపయోగించాలన్నారు. బీహార్ రాష్ట్రంలో త్వరలో జరగబోయే ఎన్నికల్లో ఆధార్ కార్డును ఓటరు గుర్తింపు కార్డుగా అనుమతించాలని ఎన్నికల కమిషన్ ను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండ శంకర్. సిరాజోద్దీన్ మన్సూర్, ఎంఏ.బారీ, బండ భాస్కర్రెడ్డి, గుంటి జగదీశ్వర్, నాగేంద్ర, పిప్పరి అనిత, రేణుక మొగిలి, నక్క జీవన్, అద్నాన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సహకారంతోనే అభివృద్ధి

**మొదటి పేజీ తరువాయి...**అన్నారు. ముఖ్యంగా పట్టణ ప్రజలు తమ ఇంటి చెత్తను మున్సిపల్ సిబ్బందికి ఇచ్చేముందు తడి పొడి చెత్త వేరు చేసి ఇవ్వాలన్నారు.తన ఇంటి నుండే తడి పొడి చెత్త సేకరణ ప్రారంభం కావాలని, చెత్త సేకరణ వేరు చేయకుంటే చెత్త తీసుకోవద్దు అని మున్సిపల్ కార్మికులను కోరారు. ఏదో ఒక సందర్భంలో మార్పు రావాలన్నారు. డంపింగ్ యార్డు లో ప్రహారీ కి 2 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని, ఇప్పటి వరకే 5 కోట్ల నిధులు చెత్త శుద్ధికి మంజూరు చేయటం జరిగిందన్నారు. పచ్చదనం పరిశుభ్రత విషయంలో జగిత్యాల ఆదర్శంగా ఉండేలా చేయాల్సిన బాధ్యత అందరిదని ఎమ్మెల్యే సంజయ్ తెలిపారు. రాజకీయాలకు అతీతంగా పట్టణం అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.పట్టణం అభివృద్ధికి ప్రజలకు సేవలకుగాను ప్రతి వార్డుకు వార్డు అధికారులను ప్రభుత్వం నియమించిందన్నారు. వచ్చే ఎన్నికల కోసం కాదు వచ్చే తరం కోసం పనిచేయాలన్నారు. అర్హులు అందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామన్నారు. 203 కోట్ల తో నూతన ఆసుపత్రి మంజూరు చేయటం జరిగిందని వివరించారు. ప్రజలందరూ మత సామరస్యాన్ని కాపాడాలని, ప్రతి ఒక్కరూ వారి మతాన్ని ప్రేమిస్తూ ఇతర మతాలను గౌరవించాలని,హింస అనేది అభివృద్ధికి ఆటంకం అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మన్సూర్, నాయకులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, ఖాజిం అలీ, కో ఆప్షన్ హసిబొద్దిన్,మాజీ కౌన్సిలర్ లు కప్పల శ్రీకాంత్, ఫిర్దోస్ తరుణం, బాలే శంకర్, తోట మల్లికార్జున్, కూతురు పద్మ శేఖర్, కూతురు రాజేశ్, బోడ్ల జగదీశ్,డిష్ జగన్ పంబాల రాము, అహమ్మద్, అంగడి సాయి, ఏ ఓ శ్రీనివాస్, డిఈ ఆనంద్, వరుణ్, ఏ ఈ శరన్ అనిల్, పెద్దింటి రాజు, దుమాల రాజ్ కుమార్,ఫిరోజ్,జావేద్, జమీల్, లింగారెడ్డి, గంగాధర్, వార్డు ఇంచార్జ్ అధికారులు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో ప్రతి రైతుకు న్యాయం

**చురకలు ప్రతినిధి కమాన్పూర్ ఆగస్టు 14.** ప్రజా ప్రభుత్వంలో ప్రతి రైతుకు న్యాయం జరుగుతుందని సింగల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వంలో సహకార సంఘాల పదవి కాలం మరో ఆరు నెలలు పొడగించి మాపై ఎంతో బాధ్యతను పెట్టిందని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. సహకార సంఘాల పదవి కాలం మరో ఆరు నెలలు పొడగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొని ఉతర్వులు జారి చేసిన సందర్భంగా గురువారం సాయంత్రం మంథని సహకార సంఘం పాలవర్గ సభ్యులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు, వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ల చిత్ర పటాలకు సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, సంఘ పాలకవర్గ సభ్యులు పాలాభిషేకం చేశారు.

# “లోగుట్టు” పెరుమాళ్ళకే ఎరుక!

ప్రభుత్వ దేవాదాయ ధర్మాదా య శాఖ పరిధిలో ఉంటున్నా అభివృద్ధికి నోచుకో కపోవడం విచారకరం.ఏ ప్రభుత్వం ఉంటే ఆ ప్రభుత్వానికి సంబందించిన వారిని ధర్మకర్తలుగానియమిస్తు న్నప్పటికి ఆలయ అభివృద్ధి మాత్రం అంతంత మాత్రమేనని చెప్పక తప్పదు.ఈ ఆలయానికి కార్యనిర్వాహణాధికారి ఇంచార్జి గాఉండడంఅప్పుడప్పుడువస్తూ పోతూఉండడం,ఆలయంలోఏం జరుగుతుందోతెలియనిపరిస్థితి ఏనాడుఆలయఆదాయ,వ్యయ వివరాలు భక్తులకు వెల్లడించిన దాఖలాలు లేవు.అభివృద్ధికోసం విరాళాలు అందించి సహకరించే దాతల వివరాలున్నాయో, లేదో తెలియదు,కొన్ని దశబ్దాల క్రితం ఆలయం శిథిలావస్థలో ఉన్న సమయంలో మంథని కి చెందిన బ్రహ్మశ్రీ రాధాకృష్ణసిద్ధాంతికొంత కాలం ఆలయంలోనే స్థిరపడి భక్తుల సహకారంతో ఆలయ అభివృద్ధికోసంకృషిచేశారు.ఆయన భక్తులద్వారా విరాళాలు సేకరించి శితిలావస్థలకు చేరు కున్న కోటేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణానికి పాటుపడ్డారు. అప్పటి నుండి భక్తులసహకారం తోనే ఆలయం అంచలంచలుగా కొంత అభివృద్ధికి నోచుకొంటూ వస్తుండగా, అన్ని హంగులతో ఆలయ అభివృద్ధి జరగాలనే ఉద్దేశంతో ప్రభుత్వ దేవాదాయ, ధర్మాదాయశాఖ పరిధిలోనికి ఆలయాన్ని మార్చారు. దేవాదా యశాఖ ద్వారానిదులుతెప్పించి అభివృద్ధి చేయాలనుకున్నారు. దేవాదాయ శాఖ ఆలయానికి ఆదాయం లేదనేసాకుతో కేవలం అభివృద్ధి కమిటీలను ఏర్పాటు చేయడం తప్ప పూర్తిస్తాయిలో కార్యనిర్వాహణ చర్యలు చేపట్ట కుండ, తమకేమి పట్టనట్లువ్యవ హారిస్తూవస్తుంది.ప్రస్తుతం కోటి లింగాల వద్ద గోదావరి ఎల్లంపల్లి బ్యాక్ వాటర్ తో రిజర్వాయర్ గా మారడం తో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పర్యాటాక శాఖ ఆధ్వర్యంలో బోటింగ్ ఏర్పాటు చేశారు.ప్రాజెక్టు ముంపు క్రింద కోటిలింగాల గ్రామాన్ని వెల్గటూర్ వద్ద ఆర్ అండ్ ఆర్ కాలనీలోకి మార్చారు.ఆలయం ముంపుకు గురికాకుండా మేఘా కంపెనీ ఆధ్వర్యంలో ఎత్తుగా మట్టిపోసి చర్యలు చేపట్టారు.గ్రామం ఖాళీ కావడంతో ఆలయ పరిసరాల్లో విస్తారంగా ఉన్నస్థలాన్నిచదును చేశారు,ఆలయంముందుగోపురం నిర్మాణానికి పూనుకున్నా పనులు నిలిచిపోవడానికి గల కారణం తెలియదు.ప్రస్తుత రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొనిగోదావరితీరం లో మహిళలు దుస్తులు మార్చు కోవడానికి గదులషెడ్ నిర్మాణం, మరుగుదొడ్లు నిర్మించారు. గతం లో ఎప్పటినుండో ఆలయాన్ని అన్ని హంగులతో పునర్నిర్మాణం చేయడానికి స్థపతి అధికారులు వేసిన పథకాలకుమోక్షంరావడం లేదు.ప్రస్తుతంగోదావరి,ఆలయా నికి వచ్చే భక్తుల సంఖ్యపెరిగినా ఆదాయం పెంచే చర్యలుమాత్రం చేపట్టడంలేదు.ఇప్పటికి భక్తుల విరాళాల సహకారమే ఆలయ అభివృద్ధికి దోహదపడుతుంది తప్ప ప్రభుత్వ దేవాదాయశాఖ చేసిందేమి లేదు.ఇప్పటికి రెండు పర్యాయాలు కోటిలింగాల వద్ద గోదావరి పుష్కరాలుజరిగాయి. కనీవినీ ఎరుగని రీతిలోఇక్కడ పుష్కరాలు జరిగిన విషయం తెలిసిందే,ఇసుకవేస్తే రాలనంత జనం కోటిలింగాల పుష్కరాలకు వచ్చారు.పుష్కరాలురావడంతోనే స్నానగట్టాలతో పాటు కొంత అభివృద్ధిజరిగిందనిచెప్పవచ్చు.పుష్కరాల సమయంలోఆలయ కమిటి సరైన ఏర్పాట్లు చేయక హుండీ ఆదాయం పెంచడంలో విఫలం చెందింది.కాని ఆలయ పరిసరాల్లో చిరువ్యాపారులు, సంపదపెంచుకున్నారు.తిరిగి మళ్ళీ గోదావరికి పుష్కరాలు రానున్నాయి.కాని అభివృద్ధి పనులపై కార్యాచరణ జరగడం లేదు. వెల్గటూర్ నుండి కోటిలిం గాల వరకు రోడ్డు విస్తరణ పను లు,ఆలయ పరిసరాల్లోభక్తులకు సౌఖర్యాలు కల్పించవలసిన అవసరం ఉంది.కోటేశ్వరస్వామి ఆలయానికిదాదాపు18ఎకరాల ఇనాముభూమి ఉండగా అర్చకు లు వీటినిఅనుభవిస్తూఆలయం లోఅర్చకత్వంచేసేవారు.ఎల్లంప ల్లి ప్రాజెక్టు నిర్మాణంలో ఆలయ భూమి ముంపుకు గురికాగానష్ట పరిహారం వచ్చింది.నష్టపరిహా రం ఎంతవచ్చింది,ఎంతభూమి ముంపుకు గురైంది,మిగిలిన భూమి ఎంత,నష్టపరిహారం డబ్బులు ఎక్కడున్నాయి రెండు దశబ్దాలు కావస్తున్నా ఎవ్వరికి తెలియని పరిస్థితి,ఆ లెక్కల వివరాలు పట్టించుకునే నాతుడే లేడు. పుష్కరాల్లో ఎన్ని నిధులు మంజూరిఅయ్యాయో కూడా తెలియని పరిస్థితి.ఆలయంలో కాంట్రాక్టర్లు ,వ్యాపారాలు చేసే వారు మాత్రం సంపాదనలో ముందున్నారు కాని ఆలయ ఆదాయం మాత్రం పెరగడం లేదు.దీనికి ఆలయ కమిటీల వద్ద సమాధానం లేదు. హుండీ లెక్కింపు సమయంలో తప్ప ఆలయ కమిటీకి పూర్తి స్థాయి ఆలయ ఆదాయ,వ్యయాల వివ రాలపై అవగాహన ఉందో లేదో తెలియదు.ఆలయానికి వచ్చిన ఆధాయం ఖర్చుల వివరాలు, చేపట్టిన అభివృద్ధి పనులపై ద్యాస లేదు. అభివృద్ధి పనుల కోసం తీర్మాణం చేసిన పాపన పోలేదు. ప్రజాప్రతినిధులు కోటి లింగాల ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని ప్రకటనలు చేయడమే తప్ప ఆ దిశగా పట్టించుకోవడం లేదనేది భక్తుల ఆరోపణ,భక్తులసౌకర్యం కోసంకోటిలింగాలలోమంజూరైన హరితహెూటల్ ను వెల్గటూర్ సమీపంలోనిర్మించడంతోభక్తులు నిరసనవ్యక్తం చేస్తున్నారు. వెల్గటూర్ వద్ద నిర్మించడానికి కారణం తెలియకపోగా ఇప్పటికి అట్టి హరితహెూటల్ ఉపయోగం లోకి రాకపోవడం విచారకరం. ఇలా కోటిలింగాలఆలయంలో అసలు ఏం జరుగుతుందో తెలి యక పలుఅనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇదిలావుంటే కోటిలింగాలప్రాంతం 2 వేలఏళ్ళ క్రితం శాతవాహన రాజధానిగా, శాతవాహనుల మొదటి రాజు శ్రీముఖుడు ఇక్కడినుండే దక్షిణ భారత దేశాన్నిపాలిస్తూ శాతవా హన రాజ్యాన్ని విస్తరించినట్లు 1979 లో పురావస్తు శాఖ అధి కారులు ఇక్కడ చేపట్టినత్రవ్వకా లద్వారాగుర్తించారు.దీని ద్వారా కోటిలింగాలచరిత్రపుటల్లోకెక్కిన విషయంతెలిసిందే,ఈ ప్రపంచ వ్యాప్త చరిత్రను బావితరాలకు అందించేలాఈచారిత్రకప్రాంతాన్ని అభివృద్ధి చేయడంలో ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంది.శ్రీపార్వతీకోటేశ్వరస్వామి ఆలయం,పవిత్ర గోదావరి తీరం తోపాటు,ప్రపంచవ్యాప్త శాతవాహన చారిత్రక ప్రదేశమై న కోటిలింగాలను,ఆధ్యాత్మిక చారిత్రక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడానికి రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ దేవా దాయ,పురావస్తు శాఖ అధికా రులతో చర్చించడంతో పాటు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి వెంటనే చర్యలు చేపట్టాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. కోటేశ్వరస్వామి ఆలయం దేవా దాయ శాఖ పరిధిలోకి వచ్చిన నుండి ఏంజరుగుతుందో లెక్కా, పక్కాలు, స్థిరాస్థులు,ఆలయ అభివృద్ధి జరగక పోవడానికిగల కారణాలపై సమగ్ర విచారణ జరపాలని భక్తులు కోరుతున్నా రు. ఇటీవల నియమించ బడ్డ నూతన ఆలయ కమిటీ పైన పేర్కొన్న విషయాలపై దృష్టి కేంద్రీకరి ంచి తగు చర్యలు తీసు కొని ఆలయ అభివృద్ధికి పాటుపడుతుందని ఆశిద్దాం.

# మంథని ఆసుపత్రికి శ్రీధర్ బాబు చొరవతో మహర్దశ

### -20 లక్షల రూపాయలు కేటాయించిన కాంగ్రెస్ ప్రభుత్వం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 14.** పెద్దపల్లి జిల్లాలోని మంథని ఆసుపత్రిలో మంత్రి శ్రీధర్ బాబు చొరవతో ప్రత్యేక నిధులు 20 లక్షల రూపాయలు విడుదల అయ్యాయి. వివిధ పనులకు గాను మంత్రి శ్రీధర్ బాబు నిధులు విడుదల అయ్యేలా ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించి నిధులు విడుదల చేయించారు.రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాసనసభ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాలతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష నిధులు మంజూరు చేయడం జరిగిందని మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ల కొరతతో రోగులు ఇబ్బందులు పడకుండా ఉండడానికి ఇద్దరు నూతన డాక్టర్ నియమించడం జరిగిందని జిల్లా మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ శ్రీధర్ గురువారం తెలిపారు. రోగుల సౌకర్యార్థం 5 లక్షల రూపాయలతో సామాజిక ఆసుపత్రి నందు వెయిటింగ్ హాల్ నిర్మాణం చేయడం జరిగిందని మాత శిశు ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీల కోసం కొత్తగా 12 లక్షలతో అల్ట్రా సౌండ్ స్కానింగ్, పుట్టిన పసిపాపల కోసం 1.12 లక్షలతో వార్మ్, ఫోటోతెరపి, సామాజిక,మత శిశు ఆసుపత్రి నందు రోగుల సౌకర్యం 1.80 లక్షలతో %=.ా% ప్లాంట్ల ఏర్పాటు చేసి త్వరలో మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందని డాక్టర్ శ్రీధర్ తెలిపారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా మందులను అందుబాటులో ఉంచడం జరుగుతుందని, ప్రభుత్వ ఆసుపత్రి పై నమ్మకంతో వస్తున్న రోగులకు మెరుగైన వైద్యాన్ని అందించడమే ప్రథమ లక్ష్యమని జిల్లా మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ శ్రీధర్ తెలిపారు.

# ప్రజల పక్షాన అలుపెరుగని పోరాటం చేస్తాం

## -సిపిఐ జాతీయ నేత చాడ వెంకట్ రెడ్డి



**చురకలు విలేకరి, కోరుట్ల, ఆగస్టు 14 :** ప్రజల పక్షాన అలుపెరుగని పోరాటం చేస్తామని సిపిఐ జాతీయ నేత చాడ వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం కోరుట్ల పట్టణంలోని సి.ప్రభాకర్ భవన్లో సిపిఐ జిల్లాస్థాయి విస్తృత కార్యకర్తల సమావేశం సుతారి రాములు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ ఆవిర్భవించి 100 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా జగిత్యాల జిల్లాలో ఎర్రజెండాలతో జైత్రయాత్రలు నిర్వహించాలన్నారు. పార్టీ చరిత్రను పల్లెపల్లెకు చేరవయాలన్నారు. ఈనెల 20 నుండి 22 వరకు మేడ్చల్లో రాష్ట్ర మహాసభలు జరుగుతాయని, ఈ మహాసభల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు, కార్మిక, రైతు, ప్రజా సమస్యలపైచర్చిస్తామని, భవిష్యత్తు పోరాట కార్యాచరణలను రూపొందిస్తామన్నారు. సెప్టెంబర్ 11 నుండి 17 వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఉత్సవాలను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తామన్నారు. అనంతరం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శిగా చిన్న విశ్వనాథం, సహాయ కార్యదర్శిగా ఇరుగురాల భూమేశ్వర్, జిల్లా కార్యవర్గ సభ్యులుగా వెన్న సురేష్, సుతారి రాములు, ఎండి. ముక్రం. ములుగురి హనుమంతు, కొక్కుల శాంత, ఎన్నం రాధ, వెన్న మహేష్, భూయ్య, ఉస్మాన్, అక్రమ్ పాషా, ప్రవీణ్,మౌలానా, రాజన్నలు ఎన్నికయ్యారు.

# ప్రజాసేవే నిజమైన దేశభక్తి

## -కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు



**చురకలు ప్రతినిధి, కోరుట్ల, ఆగస్టు 14 :** ప్రజాసేవే నిజమైన దేశభక్తి అని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. గురువారం కోరుట్ల పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జువ్వాడి నర్సింగ్ రావు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధులు సత్యం,అహింస,త్యాగం, ఏకతా సిద్ధాంతాలను ఆయుధాలుగా ఎత్తుకొని ఆంగ్లేయులపై పోరాడారని, ఆ త్యాగఫలమే మనకు లభించిన స్వాతంత్ర్యం అని అన్నారు.దేశ స్వాతంత్ర్యం ఒక్కసారి సంపాదిస్తే సరిపోదు, దానిని సుస్థిరం చేయడానికి ప్రతి పౌరుడు కర్తవ్యబద్ధంగా కృషి చేయాలని నర్సింగరావు పిలుపు నిచ్చారు."స్వేచ్ఛ అనేది కేవలం మాటల్లో ఉండకూడదు ఆచరణలో ప్రతి ఒక్కరూ సమానత్వం, న్యాయం, సౌహార్దం కోసం నిలబడితేనే అది అర్థవంతమవుతుందన్నారు. 1947 ఆగస్టు 15న ఎర్రటి సూర్యోదయంలా ఉదయించిన స్వాతంత్ర్యం నేడు 78వ వసంతం అందుకుంది. అయితే ఈ ప్రయాణంలో కొన్ని సార్లు విలువలు మందగించాయి,ప్రజా సమస్యలు పెరిగాయి.అలాంటి సందర్భాల్లో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన ఉండేలా మార్పు తేవడం అవసరమని ఆయన అన్నారు.కోరుట్ల నియోజక వర్గంలో పలు సమస్యలు పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నాయని, ముఖ్యంగా పంట నీరు, సాగునీటి ప్రాజెక్టులు,యువతకు ఉపాధి అవకాశాలు, ప్రభుత్వ వైద్య సదుపాయాల అభివృద్ధి, గ్రామీణ రహదారుల మరమ్మతు వంటి అంశాలను ప్రాధాన్యంగా ముందుకు తెచ్చి పోరాడతానని నర్సింగ రావు తెలిపారు. నాయకత్వం అంటే పదవిలో ఉండడమే కాదు ప్రజల్లో ఉండి, వారి కష్టాలు విని, వాటి పరిష్కారానికి కృషి చేయడమే అసలు సేవ అని నర్సింగ్ రావు స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలే తనకు మార్గదర్శకమని, రాబోయే రోజుల్లో ప్రజల మద్దతుతోనే అభివృద్ధి దిశగా అడుగులు వేస్తానని చెప్పారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పాఠశాలలు, కళాశాలల్లో దేశభక్తి గీతాలు, జెండా ఆవిష్కరణలతో పాటుగా ప్రజలలో జాతీయ ఐక్యత, సామాజిక చైతన్యం పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. దేశం పట్ల ప్రేమ మన హృదయంలో ఉండాలి గ్రామం, పట్టణం, రాష్ట్రం పట్ల కర్తవ్య భావన మన కర్మల్లో ప్రతిఫలించాలన్నారు. నర్సింగరావు ఈ సందర్భంలో కోరుట్ల నియోజకవర్గ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ మనం అందరం కులం, మతం, పార్టీ తేడాలు మరిచి దేశం కోసం, అభివృద్ధి కోసం,సోదరభావం కోసం కలిసికట్టుగా ముందుకు సాగుదాం అని పిలుపునిచ్చారు.

## సిపిఎస్ రద్దు కోసం

# సెప్టెంబర్ 1న మహా ధర్నా




**చురకలు విలేకరి, రాయికల్, ఆగస్టు 14 :** సీపీఎస్‌ను రద్దుచేయాలనే డిమాండ్‌తో సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లో మహాధర్నా నిర్వహించనున్నట్టు పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పొన్నం రమేష్ అన్నారు. గురువారం రాయికల్ పట్టణంలో పెన్షన్ విద్రోహ దినమైన సెప్టెంబర్ 1న హైదరాబాద్ లోని ఇందిరాపార్క్‌లో తలపెట్టే మహా ధర్నా గోడ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటికే దేశంలోని ఆరు రాష్ట్రాలు సీపీఎస్ ను రద్దు చేసి,ఓపీఎస్‌ను పునరుద్ధరించాయని,తెలంగాణ రాష్ట్రంలో కూడా ఓపీఎస్ పునరుద్ధరణపై సర్కారు నిర్ణయం తీసుకోవాలని ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు.ఉద్యోగ, ఉపాధ్యాయులు అధిక సంఖ్య లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.కార్యక్రమంలో పీఆర్టీయు టీఎస్ రాష్ట్ర కార్యదర్శి గాజంగి రాజేశం,లక్కడి రాజారెడ్డి, జిల్లా కార్యదర్శి దొంతి సతీష్,మండల శాఖ అధ్యక్షులు అంతడుపుల గంగారాజం, ప్రధాన కార్యదర్శి రాపర్తి నర్సయ్య పాల్గొన్నారు.

## కృష్ణుడు ధర్మానికి, న్యాయానికి ప్రతీక




చురకలు విలేకరి, జగిత్యాల, ఆగస్టు 14 : కృష్ణుడు ధర్మానికి, న్యాయానికి ప్రతిక, ఎక్కడ కృష్ణుడు కొలువబడతాడో అక్కడ ధర్మం న్యాయం బతికి ఉంటాయని స్లేట్ స్కూల్ ప్రిన్సిపల్ స్వప్న అన్నారు. గురువారం జగిత్యాల కేంద్రంలోని స్లేట్ హైస్కూల్లో నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకల్లో పలువురు విద్యార్థులు కృష్ణుడు వేషధారణ అలంకరించుకొని విద్యార్థినిలు గోపికమ్మల లాగ తయారై పలువురిని ఆకట్టుకున్నారు. అనంతరం పలువురు విద్యార్థులతో ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు ఈ వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు జిల్లా కార్యవర్గ సభ్యుడికి ఘన సన్మానం



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి,ఆగస్ట్ 14 :** మున్నూరుకాపు జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికైన రాడే శ్రీనివాస్‌కు, టిపిసిసి డెలిగేట్ సుజిత్ రావు వారి నివాసంలో ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా సాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ సేల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, టీపీసీసీ ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబుద్దీన్ పాషా,మెహబూబ్ ఖాన్,సల్ల సునీల్,బైండ్ల శ్రీకాంత్,భుక్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## భీష్మాచార్యుల విగ్రహా ఆవిష్కరణ



**చురకలు విలేకరి, రాయికల్,ఆగస్టు 14 :** రాయికల్ మండలం చెర్ల కొండాపూర్ గ్రామంలో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భీష్మచార్యుల విగ్రహాన్ని మాజీ మంత్రి జీవన్ రెడ్డి గురువారం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్,మాజీ ఎంపీటీసీ తలారి నాగమణి రాజేష్,గంగపుత్ర సంఘం నాయకులు పల్లికొండ సుజాత రమేష్,ఆర్మూరి నరేష్,లింగమూర్తి,లింగం,శివ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పిల్లి శ్రీనివాస్



**చురకలు విలేకరి, ధర్మపురి, ఆగస్టు 14 :** జగిత్యాల జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి గా ధర్మపురి పట్టణానికి చెందిన పిల్లి శ్రీనివాస్ నియమితులయ్యారు. శ్రీనివాస్ గతంలో ఎబివిపి మండల కన్వీనర్ గా ఏబివిపి ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ గా, ఎబివిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గా,ఎబివిపి ఖమ్మం జిల్లా పూర్తి సమయ కార్యకర్త గా, విశాఖ విభాగ్ కార్యదర్శి బిజెవైఎం కరీంనగర్ ఆదిలాబాద్ జిల్లా ఇంఛార్జి గా బిజెవైఎం రాష్ట కార్యవర్గ సభ్యుడుగా రెండు సార్లు బీజేపీ కార్యదర్శిగా పనిచేసారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గా నా నియామకానికి సహకరించిన జిల్లా రాష్ట జాతీయ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కృతజ్ఞతలు తెలిపిన ఏఎంసి చైర్మన్



**చురకలు విలేకరి,మెట్‌పల్లి, ఆగస్టు 14 :** మెట్‌పల్లి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటి యార్డులో ఆగస్టు 10న నాబార్డు గోదాంలో అగ్ని ప్రమాదం సంభవించి పాత గన్నీ సంచులు కాలిపోయాయని మెట్పల్లి ఏఎంసి చైర్మన్ కూన గోవర్ధన్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఆగస్టు 10న నాబార్డు గోదాంలో అగ్ని ప్రమాదం సంభవించగా అగ్నిమాపకశాఖ, రెవెన్యూ, పోలీసు శాఖ, మున్సిపల్ శాఖ అధికారులు, సిబ్బంది వెంటనే స్పందించి మంటలను అదుపులోకి తీసువచ్చారన్నారని,అన్ని శాఖల అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# అందరి సహకారంతోనే ..అభివృద్ధి సాధ్యమవుతుంది

**-జగిత్యాల జిల్లా విద్యాధికారి రాము**



**చురకలు విలేకరి, రాయికల్, ఆగస్టు 14 :** కలిసికట్టుగా ఉండి అందరూ సహకరిస్తేనే పాఠశాల అభివృద్ధి సాధ్యమవుతుందని జగిత్యాల జిల్లా విద్యాధికారి రాము అన్నారు. గురువారం రాయికల్ మండలంలోని అల్లిపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2024- 25 10వ తరగతి పూర్వ విద్యార్థుల సహకారం ఏర్పాటుచేసిన వాటర్ ప్లాంట్,గొడ్డండ్ల రాజగోపాల్, మ్యాలపు మురళి సహకారంతో ఏర్పాటు చేసిన బాస్కెట్బాల్ కోర్టును దాతలు, ఉపాధ్యాయులతో కలిసి ప్రారంభించారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ అభివృద్ధి అనేది ఏ ఒక్కరితో అభివృద్ధి సాధ్యం కాదని అందరూ కలిసికట్టుగా పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు శిక్షణ పొందిన ఉపాధ్యాయులచే విద్యా బోధన జరుగుతుందని ప్రభుత్వ పాఠశాలను గ్రామస్తులు పూర్వ విద్యార్థులు అభివృద్ధిలో ముఖ్య భూమిక పోషించాలని అన్నారు.ప్రతి ఉపాధ్యాయుడు సమయపాలన పాటిస్తూ పాఠశాల సమయంలో కాలక్షేపం చేయకుండా మెరుగైన విద్యా బోధన అందించాలన్నారు.ప్రైవేటు దీటుగా పాఠశాలలో విద్యా బోధన అందించాలని సూచించారు.పాఠశాల అభివృద్ధికి సహకరించిన పూర్వ విద్యార్థులను,దాతలను,పాఠశాల అభివృద్ధికి పాటుపడుతున్న ఉపాధ్యాయులను విద్యాధికారి అభినందించారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం. శ్రీనివాస్,ఉపాధ్యాయులు గుర్రం శ్రీనివాస్, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల సంక్షేమంకోసమే బార్ కౌన్సిల్




**చురకలు విలేకరి,మెట్పల్లి, ఆగస్టు 14 :** రాష్ట్రంలోని న్యాయవాదుల అందరి సంక్షేమం కోసమే తెలంగాణ బార్ కౌన్సిల్ ఉందని కౌన్సిల్ సభ్యులు దుస్స జనార్దన్ అన్నారు. గురువారం మెట్ పల్లి బార్ అసోసియేషన్ కు విచ్చేసిన ఆయన మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం కౌన్సిల్ పనిచేస్తుందన్నారు. ప్రతి న్యాయవాది ఐదు సంవత్సరాలకు ఒకసారి బార్ కౌన్సిల్ ద్వారా సర్టిఫికెట్ ఆఫ్ ప్రాక్టీస్ పొందాలని సూచించారు. ఇటీవల మారిన నూతన చట్టాలకి సంబంధించిన క్రిమినల్ లా బుక్ ని జూనియర్ న్యాయవాదులకు ఆయన అందించారు. అనంతరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయన్ని శాలువా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి గజేల్లి రాందాస్, క్రీడా కార్యదర్శి బిగుర్ల శంకర్, సీనియర్ న్యాయవాదులు మగ్గిడి వెంకట నర్సయ్య, బద్దం గంగాధర్, ఏలేటి రామ్ రెడ్డి, కోటగిరి వెంకటస్వామి, దయ్యా రాజారాం, పోలకొండ దయాకర్ వర్మ, ఎలుముల రాంబాబు, పసునూరి సుదర్శన్, సురభి అశోక్, కట్కామ్ వేణు గోపాల్, నల్ల రాజేందర్, అలాల శంకర్, సత్యనారాయణ, చైతన్య, రమణ, సాగర్ తదితరులు ఉన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న

# జయంతి వేడుకలను ఘనంగా జరుపుకోవాలి



**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఆగస్టు 14 :** ఈనెల 18వ తేదీన బహుజన ఆరాధ్య దైవం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకోవాలని సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు చర్లపల్లి రాజేశ్వర్ గౌడ్ గొల్లపల్లి రామ గౌడ్ లు కోరారు.గురువారం పట్టణంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఈ వేడుకలను రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా నిర్వహిస్తోందని గౌడ సోదరులు గ్రామ గ్రామాన ముందుండి బహుజన సోదరులను ఆహ్వానిస్తూ అందరూ కలిసి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఆనందంగా జరుపుకోవాలన్నారు.ఆయన బహుజనుల కోసం చేసిన సేవలను మననం చేసుకోవాలని కోరారు.చాలా గ్రామాల్లో పాపన్న గౌడ్ విగ్రహాలు ఉన్నాయని లేనిచోట్ల ఆయన ఫోటోకు పూలదండలు వేసి వేడుకలను నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు చెట్ల చంద్రశేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నాయిని శ్రీనివాస్ గౌడ్, కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షులు ఏపూరి శ్రీనివాస్ గౌడ్, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు నేరెళ్ల సుభాష్ గౌడ్ పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**



**చురకలు విలేకరి, కోరుట్ల / ఇబ్రహీంపట్నం, ఆగస్టు 14 :** జగిత్యాల జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ సూచించారు. గురువారం ఇబ్రహీంపట్నం మండలం ఎర్దండి గ్రామంలోని గోదావరి ప్రాంతంలో నీటి ప్రవాహాన్ని,కోరుట్ల పట్టణ కేంద్రంలోని మద్దెల చెరువు మత్తడి కాలువను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎడతెరిపి లేని ఎక్కువ వర్షాలు కురుస్తున్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యవసాయ రైతులు పశువుల గొర్ల మేకల కాపరులు అప్రమత్తంగా ఉండాలన్నారు.వర్షాల నేపథ్యంలో వాతావరణ శాఖ సూచనల ప్రకారం భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి, కోరుట్ల ఆర్డీఓలు శ్రీనివాస్, జీవాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి సంబరాలు



**చురకలు విలేకరి,జగిత్యాల,ఆగస్టు 14 :** జగిత్యాల పట్టణంలోని శ్రీకృష్ణ టాలెంట్ స్కూల్లో గురువారం ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలు గోపిక కృష్ణుని వేషధారణలు పలువురిని ఆకర్షించాయి. అనంతరం ప్రిన్సిపాల్ జ్యోతి మాట్లాడుతూ ధర్మమును నిలబెట్టుటకు అందర్నీ సన్మార్గం నడపడానికి విష్ణు అవతారంగా కృష్ణుడిని భావిస్తామని, శ్రీకృష్ణుడు బాల్యంలో చేసిన అల్లరి కి గాను ఏ అల్లరైన మంచి కొరకే అని తెలుపుతూ శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు జరుపుకుంటారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రవీందర్ రెడ్డి, ఫిరోజ్, అఖిల్, రాము, నిహారిక, దివ్య, పోషకులు పాల్గొన్నారు.

## ఎస్ఈకి శుభాకాంక్షలు తెలిపిన టిఎన్జీఓలు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల,ఆగస్టు 14 :** ఇటీవలే నీటిపారుదల శాఖలో జగిత్యాల సర్కిల్ పర్యవేక్షక ఇంజనీర్ గా పదోన్నతి పై విధులలో చేరిన మిట్టపెల్లి రమేష్ ను గురువారం టిఎన్జీఓ జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగులు పుష్ప గుచం అందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధ్యక్షులు నాగేందర్ రెడ్డి ఈ సందర్భంగా పర్యవేక్షక ఇంజనీర్ మిట్టపెల్లి రమేష్ తో జిల్లాలోని నీటి పారుదల శాఖ ఉద్యోగులకు సంబంధించి వివిధ సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమం లో టిఎన్జీఓ నాయకులు సల్వాజీ శ్రీనివాస్, సాహెద్ బాబు, రాములు, మధుకర్, లక్ష్మీనారాయణ, బేగ్, మోబిన్, నరేందర్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను నిబంధనలకు అనుగుణంగా నిర్మించాలి



**చురకలు విలేకరి, ఇబ్రహీంపట్నం, ఆగస్టు 14 :** ఇందిరమ్మ ఇండ్లను నిబంధనలకు అనుగుణంగా నిర్మించాలని ఇబ్రహీంపట్నం ఎంపిడివో మహమ్మద్ సలీం అన్నారు. గురువారం ఇబ్రహీంపట్నం మండలంలోని గోదూరు, తిమ్మాపూర్, తిమ్మాపూర్ తండా గ్రామాల్లో లబ్ధిదారులు నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను ఎంపిడివో పరిశీలించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులకు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నిర్మాణాలు చేపట్టాలని, కార్యదర్శులు నిర్మాణాలను పరిశీలించాలని సూచించారు.అనంతరం ఉపాధి హామీ కూలీలను సమస్యలను ఎంపిడివో తెలుసుకున్నారు. కూలీలకు డబ్బులు సక్రమంగా వచ్చేలా చూడాలని ఫీల్డ్ అసిస్టెంట్, కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామ పంచాయితీ కార్యదర్శులు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 14 :** యువత మత్తు పదార్థాల కు దూరంగా ఉండాలి అని షీ టీం ఎస్సై లావణ్య అన్నారు.గురువారం రామగుండం సి.పి ఆదేశాల మేరకు గోదావరిఖని,మార్కండేయ కాలనీ లోని శ్రీ చైతన్య డిగ్రీ కాలేజీ విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది.అందులో భాగంగా షీ టీం ఇంచార్జి ఎస్ ఐ లావణ్య మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ఎవరైనా చెడుగా మాట్లాడిన, ప్రవర్తించిన తల్లిదండ్రులకు చెప్పాలని, మరియు వాటి నుంచి ఎలా బయట పడటం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే ఆత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు మౌనిక, స్నేహలత సురేష్ మరియు , శ్రీ చైతన్య డిగ్రీ అండ్ పీజీ కాలేజీ గోదావరిఖని కరెస్పాండెంట్ ఎం. సత్యనారాయణ రెడ్డి ప్రిన్సిపాల్ డాక్టర్లోత ఏకాంతం పటేల్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించడానికే కాంగ్రెస్ పర్యటన

**-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 14 :** ఎల్లారెడ్డిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నిబాబు ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని అన్ని వాడలలో ఇంటింటికి తిరిగి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకుని అధికారులతో పరిష్కరించ డానికి పర్యటిస్తున్నామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి పేర్కొన్నారు.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కిషన్ దాస్ పేటలో స్థానిక కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కలిసి ఇల్లిల్లు తిరిగి ప్రజల నుండి సమస్యలు తెలుసుకోవడం జరిగిందని వెంటనే సమస్యలను ఎంపీడీవో సత్తయ్య ఈవో ప్రవీణ్‌లతో మాట్లాడి పరిష్కరిస్తా మన్నారు విద్యుత్తు పోల్స్ విద్యుత్ లైన్స్ అవసరమున్న చోట సెస్ అధికారులతో మాట్లాడి పరిష్కరించడం జరుగుతుం దన్నారు.కిషన్‌దాస్ పేటలోని వివిధ వార్డులలో మురికి కాలువలను రోడ్డుకు ఇరువైపులా పెరిగిన గడ్డిని పరిశీలిం చడం జరిగిందన్నారు.వెంటనే రోడ్డుకు ఇరువైపులా పెరిగిన గడ్డిని ప్రేంట్ బ్లేడ్ ట్రాక్టర్ తో తొలగించాలని మురికి కాలువలను ఎప్పటికప్పుడు పారిశుద్ధ కార్మికులతో శుభ్రపరచాలని బ్లీచింగ్ పౌడర్లో క్లీన్ చేయించాలని గడ్డి మందులు స్ప్రే చేయించాలని పర్యటన లోనే సంబంధిత అధికారులతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు



చెర వానిలో మాట్లాడారు.దోమల వల్ల పిల్లలకు పెద్దలకు విష జరాలు వస్తున్నా యని వివిధ ఆసుపత్రులు జరపీడులతో కనిపిస్తున్నాయి అని వారు చెప్పారు.బి ఆర్ ఎస్ పార్టీ లాగా కాంగ్రెస్ పార్టీ కాదని ప్రజా పాలన అందిస్తున్న ప్రభుత్వం రేవంత్‌రెడ్డి ప్రభుత్వ మన్నారు.ప్రజలు నాయకుల వద్దకు వచ్చి సమస్యలు చెప్పడం కాదు ప్రజల వద్దకు పాలనలాగా మీ ఇంటింటికి మీ వాడవాడకు వచ్చి సమస్యలు తెలుసు కుని పరిష్కరించడం జరుగుతుం దన్నారు.మీకు అందుబాటులో మేముంటాం మా కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు గుర్రపు రాములు ఎడ్ల రాజకుమార్ బింగి మల్లేశం యాదవ్ ఎస్కే నవాబులు ఉంటారని ఏ సమస్యలైనా వారికి చెప్పండి అధికారం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందున బాధ్యతగా పరిష్కరిస్తామన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని 14 వాడల్లో షెడ్యూల్ ప్రకారం పూర్తి చేసేంతవరకు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పర్యటనలు ఉంటాయ న్నారు.ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిర్ల లింగాగౌడ్. బండారి బాల్రెడ్డి.. నంది కిషన్.ఎడ్ల రాజకుమార్ గుర్రపు రాములు.పందిర్ల శ్రీనివాస్ గౌడ్. గన్న మల్లారెడ్డి.గంట అంజా గౌడ్. పుల్లయ్య గారి తిరుపతి.అంతేర్పుల గోపాల్. బింగి మల్లేశం యాదవ్, కోనేటి పోచయ్య.గంట బుచ్చాగౌడ్. గడ్డం జితేందర్. గంట వెంకటేష్. గొల్లపల్లి ప్రతాపరెడ్డి. మిరియాల కర్ రాజేష్. పయ్యావుల దేవయ్య. పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు నవాబ్. బీపేట రాజకుమార్ సోషల్ మీడియా ప్రతినిధి ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.

# ముందుచూపు ఉన్న నాయకుడు మంత్రి శ్రీధర్ బాబు

**-విద్యాధికుడైన మంత్రికి దక్కిన అరుదైన గౌరవం**



చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 14 : మంత్రి శ్రీధర్ బాబుకు జాతీయ స్థాయి గుర్తింపు దక్కడం పట్ల మాజీ ఎంపీపీ హర్షం వ్యక్తం చేశారు.అనలిటిక్స్ ఇండియా మ్యాగజైన్ ప్రకటించిన ఇండియాస్ 100 మోస్ట్ ఇన్ఫ్లూయెన్షియల్ పీపుల్ ఇన్ ఏఐ-2025 జాబితాలో మంత్రి శ్రీధర్‌బాబుకు స్థానం దక్కడంపై సీఎం రేవంత్ అభినందనలు తెలిపిన నేపథ్యంలో రామగిరి ఎంపీపీ ఆరెల్లి దేవక్కకొమురయ్యగౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు పత్రికా ప్రకటన విడుదల చేశారు. మంత్రి శ్రీధర్ బాబు నిరంతరం తెలంగాణలో ముఖ్యంగా హైద్రాబాద్ ను ఏఐకి కేంద్రంగా మార్చడంలో చేస్తున్న కృషికి గుర్తింపు దక్కడం మంథని ప్రాంతవాసులందరికీ గర్వకారణమని కొనియాడారు. మంత్రి శ్రీధర్ గారి ఆలోచనలు, ముందుచూపుతో హైద్రాబాద్ నగరం ఐటీలో ప్రపంచంలోనే మేటిగా నిలవడం ఖాయమని పేర్కొన్నారు. ఐటీని హైదరాబాద్ కే నగరానికే పరిమితం చేయకుండా ద్వితీయశ్రేణి పట్టణాలకు సైతం విస్తరించేందుకు ప్రణా?ళికాబద్ధంగా ముందుకు సాగుతున్నారని అన్నారు. భవిష్యత్ లో మంథని నియోజకవర్గంలో పెద్ద సంఖ్యలో పరిశ్రమలు తీసుకువచ్చి ఈ ప్రాంతం నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు.

## యాంటీ నార్కోటిక్స్ శిక్షణకు హాజరైన మేజిక్ రాజా



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్టు 14 :** తెలంగాణ రాష్ట్ర మాదక ద్రవ్యాల నిరోధక శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ బంజారాహిల్స్ లోని తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ లో మంగళవారం నిర్వహించిన శిక్షకులకు శిక్షణ కార్యక్రమంలో స్థానిక ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు మేజిక్ రాజా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో (ఈగిల్) డైరెక్టర్ జనరల్ సందీప్ శాండిల్యా, అదనపు డీసీపీ కృష్ణ మూర్తి, ఎస్పీ సీతారాం, డీఎస్పీ సంతోష్ కుమార్, సీఐ శ్రీనివాస్, ఇంపాక్ట్ మాస్టర్ మోటివేషనల్ స్పీకర్ గంపా నాగేశ్వరరావు తదితరులు సహజ, కృత్రిమ మాదక ద్రవ్యాలలో రకాలు, వాటిని ఎలా వినియోగిస్తారు? వినియోగం వల్ల కలిగే అనర్థాలు, టీనేజ్ యువత మాదక ద్రవ్యాలకు ఎలా బానిసలవుతారు? పెడ్లర్లుగా ఎలా మారుతారు? ఎలా రవాణా చేస్తారు? మాదక ద్రవ్యాల వ్యసనపరులను ఎలా గుర్తించాలి? అనే అంశాల పట్ల శిక్షణనిచ్చారని రాజా తెలిపారు. ఈ శిక్షణ పొందిన వారు.. వారి ప్రాంత విద్యార్థులు మాదక ద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా అవగాహన కలిగించాలని సూచించారన్నారు.

## హర్ ఘర్ తిరంగా ర్యాలీ



**చురకలు విలేఖరి వీణవంక ఆగస్టు 14 :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా ర్యాలీ విద్యార్థులచే నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు బత్తిని నరేష్ గౌడ్ మాట్లాడుతూ..79 సంవత్సరాలయింది.ఈ గడ్డమీద మువ్వన్నెల జెండా ఎగిరిఅని అన్నారు.ఒకనాడు నిజాం సంస్థానంలో వందేమాతరం పాడాలంటే ప్రాణాలు గాలిలో కలిసిపో యాయి అని అన్నారు.లక్షల మంది జైల్లో మగ్గారు. కోట్లమంది భారతీయులు భారతమాత దాస్య శృంఖలాలు ఛేదించడానికి పోరాటం చేశారు. ఆస్వార్థి ప్రపంచ చిత్రపటం మీద భారత జాతి ఔన్నత్యాన్ని నిలబడుతుంది. నరేంద్ర మోదీ నాయకత్వంలో ఒకనాడు పేద దేశంగా ఉన్న ఈ దేశం గొప్ప ఆర్థిక శక్తిగా ఎదిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నరసింహా రాజు, సంపత్ రావు,పుప్పాల రఘు,అడిచర్ల రాజు,రవీందర్ భాస్కర్,ఉడుత కుమార్, శ్రీనివాస్,ఆలేటి శ్రీనివాస్ రెడ్డి,వెంకటేష్,దామోదర్,రాజేష్ పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఆగస్టు 14 :** కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో గురువారం బ్యాంకు ఉద్యోగులకు మరియు ఖాతాదారులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని బ్యాంక్ మేనేజర్ విజయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిబిరానికి హాజరైన100 మందికి డాక్టర్ వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి షుగర్, బీపీ, ఈసీజీ, పరీక్షలు చేపట్టి రోగనిర్ధారణ చేసి, రిపోర్ట్స్ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ..సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. ఇలాంటి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ శిబిరంలో మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, లక్ష్మీ రాజం, శ్రీకాంత్, బ్యాంకు ఉద్యోగులు పాల్గొన్నారు.

# యూరియా తెప్పించాల్సిన బాధ్యత ఎంపి,ఎంఎల్యేలకు లేదా

**-బిఆర్ఎస్ వాళ్ళ ధర్నా రాస్తారోకో బిజెపి వాళ్ళ ఆందోళన చూసి రైతులు ఉమ్మారు**
**-యూరియా విషయంలో రాజకీయం చేస్తుంది ఏవరో రైతులకు తెలుసు**
**-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ గౌస్ భాయ్ ఏఎంసీ వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 14 :** యూరియా తెప్పించాల్సిన బాధ్యత ఎంపిగా బండి సంజయ్‌కు ఎంఎల్యేగా కెటిఆర్‌లకు లేదా అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ గౌస్ భాయ్ ఏఎంసీ వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డిలు ప్రశ్నించారు.ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ వాళ్ళ ధర్నా రస్తారోకో బిజెపి వాళ్ళ ఆందోళన చూసి రైతులు ఉమ్మారని ఆయన విమర్శించారు.యూరియా విషయంలో బిజెపి బిఆర్ఎస్ పార్టీలు రాజకీయం చేస్తున్నాయని ఈ విషయం రైతులకు తెలుసునన్నారు.సిరిసిల్ల జిల్లా నుండి జిల్లా అధికారులు 25వేల మెట్రిక్ టన్నుల యూరియా కావాలని కేంద్ర ప్రభుత్వానికి ఆర్డర్ పెడితే 13,500 మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే 20రోజుల లేటుగా పంపి నారని ఇంకా 115 మెట్రిక్ టన్నుల యూరియా రావలసి ఉందన్నారు. బిఆర్ఎస్ పార్టీ వాళ్లు ధర్నాలు రాస్తారోకోలు చేస్తే తప్పుతుందని అనుకుంటున్నారేమో సిరిసిల్ల సత్షభ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యే కేటీఆర్ ఏం చేస్తున్నాడని ఆయన ప్రశ్నించారు.మీ ఆందోళనలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మీద కాదు యూరియా కోసం కేంద్ర ప్రభుత్వంపై ఆందోళనలు చేయాలని ఆయన గుర్తు చేశారు.టిఆర్ఎస్ పార్టీ వాళ్లు రాస్తారోకో ధర్నా కార్యక్రమాలు చేస్తుంటే ఒకవైపు ట్రాక్టర్ల పై వివిధ వాహనాలపై యూరియా బస్తాలు రైతులు తీసుక పోతూ తూ అని ఉన్నారని ఆయన అన్నారు.కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ రైతులకు సరుపడు యూరియా కేంద్ర ప్రభుత్వ నుంచి తెప్పించాలని ఆయన డిమాండ్ చేశారు.యూరియా విషయంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తుందో రైతులకు తెలుసునన్నారు.జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయ్ యూరియా విషయంలో రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలా?కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలా? ఒకవైపు రైతులకు యూరియా బస్తాలు అధికారులు తెప్పించి పంపిణీ చేస్తున్నప్పటికీ యూరియా విషయంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్యకు అవగాహన లేక జిల్లా వ్యాప్తంగా అనవసరంగా ధర్నాలు రాస్తారోకాలు చేయించినాడని ఆయన విమర్శించారు.బిఆర్ఎస్ పార్టీ నాయకులకు బుద్ధి జ్ఞానం ఉంటే యూరియా విషయంలో బిజెపి పై కేంద్ర ప్రభుత్వంపై ఆందోళనలు చేయాలని ఆయన అన్నారు.రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని రైతులకు సరిపడు యూరియా సరఫరా చేస్తామని ఆయన అన్నారు. ఏఎంసీ వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి మాట్లాడుతూ యూరియా విషయంలో బీఆర్ఎస్ డ్రామా కంపెనీ రాజకీయం చేస్తుందన్నారు.ఈ విలేకరుల సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య, పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రపు రాములు, గంట బుచ్చ గౌడు, పుల్లయ్య గారి తిరుపతి గౌడ్, ఏం సి డైరెక్టర్లు మండే శ్రీనివాస్ యాదవ్ సుడిదా రాజేందర్ మైనార్టీ పట్టణ అధ్యక్షులు నవాబ్ సోషల్ మీడియా ప్రతినిధి ఇలియాస్ బాబా తదితరులు పాల్గొన్నారు.

# దేశ భద్రత విషయంలో అందరూ ఐక్యం కావాలి

**-స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి**
**-బిఆర్ఎస్ రాష్ట్ర మహిళా నాయకురాలు పూసల ప్రభావతి రెడ్డి**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఆగస్టు 14 :** మన దేశానికి స్వాతంత్రం సిద్ధించి 78 సంవత్సరాల పూర్తయింది దని,అయినప్పటికీ మన దేశం ఇంకా అభివృద్ధి చెందుతున్న దేశంగానే కొనసాగుతోందని,దేశంలో అంతర్గతంగా ఎన్ని భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ దేశ అభివృద్ధి,భద్రత విషయంలో అందరూ ఐక్యం కావాలని బిఆర్ఎస్ రాష్ట్ర మహిళా నాయకురాలు పూసల ప్రభావతి రెడ్డి అన్నారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ..స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో కుల మతాలకు అతీతంగా అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో మన దేశం ఎంతో అభివృద్ధిని సాధించిందని, దేశంలో నిరుద్యోగం, పేదరికం మొత్తం సమసిపోవాలని అన్నారు.ప్రతి ఒక్కరూ విద్యావంతులు కావాలని,దేశం అన్ని రంగాల్లో ముందుకు పోవాలని అన్నారు.ఇప్పటికీ దేశంలో మూఢనమ్మకాలు, హత్యలు, ఆత్మహత్యలు వంటివి కొనసాగడం అత్యంత దురదృష్టకరమన్నారు.ప్రతి ఒక్కరిలో నైతిక విలువల పెంపొందాలని,మానవత్వంతో పనిచేయాలని, ప్రజల జీవన విధానాల్లో మార్పులు రావాలని, ప్రకృతిని కాపాడుకోవాలని కోరారు. భారతదేశం గతంలో ఎన్నో సవాళ్లను అధిగమించి నిలబడిందని, కరోనా వంటి అతిపెద్ద సంక్షోభాలను కూడా అధిగమించి ప్రపంచం గర్వ పడేలా నిలిచిందని అన్నారు.ఎంతో మంది మహనీయుల త్యాగ ఫలితంగా వచ్చిన స్వాతంత్రాన్ని అందరూ కాపాడుకోవాలని,సైనికులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని,వారి త్యాగాలను గుర్తు చేసుకోవాలని కోరారు.

# ఆరోగ్యశాఖలో హుజురాబాద్ వాసులకు ప్రమోషన్లు

**-పలువురి హర్షం**




**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, ఆగస్టు 14 :** హుజురాబాద్ పట్టణానికి చెందిన ఇద్దరు ఆరోగ్య శాఖ ఉద్యోగులకు ప్రమోషన్లు లభించాయి. పట్టణానికి చెందిన క్యాస రాజేంద్ర ప్రసాద్, మేడిశెట్టి శ్రీనివాస్ ఆరోగ్య శాఖలో ఎంపీహెచ్ఈవోలుగా పని చేస్తున్నారు. క్యాస రాజేంద్ర ప్రసాద్ కు జయశంకర్ భూపాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ అధికారిగా, అలాగే మేడిశెట్టి శ్రీనివాస్ ములుగు జిల్లా వెంకటాపూర్ పి హెచ్ సి కమ్యూనిటీ హెల్త్ అధికారిగా ప్రమోషన్ పొందారు.ఈ మేరకు వారు కమ్యూనిటీ హెల్త్ అధికారులుగా బాధ్యతలు స్వీకరించారు.కాగా హుజురాబాద్ పూర్వ విద్యార్థులైనా క్యాస రాజేంద్ర ప్రసాద్, మాడిశెట్టి శ్రీనివాస్ లకు ప్రమోషన్ రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు అభినందించారు.డా. చొక్కయ్య, పంజాల ప్రతాప్,ఇమ్మడిబాబు, మోకిలా రాజేందర్, ధర్మ శ్రీనివాస్, క్యాస రమేష్, ఇల్లందుల జానీ, గోలి శ్రీనివాస్ తదితరులు అభినందనలు తెలిపారు.

## హర్ ఘర్ తిరంగా అభియాన్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 14 :** ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో బిజెపి కార్యకర్తలు హర్ ఘర్ తిరంగా అభియాన్ నిర్వహించారు.గురువారం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు రేపాక రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ జిల్లా యువమోర్చా అధ్యక్షులు రాగుల రాజిరెడ్డి మాట్లాడుతూ79వ స్వాతంత్ర దినోత్సవాన్నిపురస్కరించుకొని త్రివర్ణ పతాక వైభవాన్ని తెలిపేందుకు కార్యక్రమం చేసినట్లు చెప్పారు. ఇక్కడ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ పొన్నాల తిరుపతిరెడ్డి ప్రధాన కార్యదర్శి దాసరి గణేష్, సీనియర్ నాయకులు మద్దుల బుగ్గారెడ్డి ఉడుగుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## గడువు పెంచిన ప్రభుత్వానికి ధన్యవాదాలు




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్టు 14 :** వ్యవసాయ సహకార పరపతి సంఘం మరో ఆరు నెలలు పెంచిన ప్రభుత్వానికి కమాన్ పూర్ సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దీనికి గాను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లకు ఆయన మరియు ఆయన పాలకవర్గం కృతజ్ఞతలు తెలిపారు. మాపై నమ్మకంతో మరో ఆరు నెలలు గడువు పెంచినందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున రైతులకు పూర్తిస్థాయిలో సేవలు అందిస్తామని భాస్కర్ రావు పేర్కొన్నారు. కాగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని పేర్కొన్నారు. రైతులకు మరిన్ని సేవలు చేసే భాగ్యం కల్పించినందుకు మరొకసారి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ప్రతి రైతుకు పూర్తిస్థాయిలో న్యాయం చేయడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.

## ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశానికి హాజరైన ప్రణవ్

**- పదేళ్ల తర్వాత సొంతింటి కల నెరవేరినవేళ**



**చురకలు విలేఖరి వీణవంక ఆగస్టు 14 :** పదేళ్ల నిరీక్షణ తర్వాత సొంతింటి కల నెరవేరడంతో లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం వెల్లివిరుస్తుందని,కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు నిజమైన లబ్ధి చేకూరుతుందని దానికి నిదర్శనం ఇందిరమ్మ ఇళ్లు అని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు.గురువారం నియోజకవర్గంలోనే మొట్ట మొదటి సారిగా వీణవంక మండలం శ్రీరాములపేట గ్రామంలో పైలెట్ ప్రాజెక్ట్ గా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారుడు దేవునూరి రాజేందర్ గృహప్రవేశ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు ఒకింత ఉద్వేగానికి లోనయ్యారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే సొంతిల్లు నిర్మించుకోవడానికి కృషి చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, గంగాడి తిరుపతిరెడ్డి,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలి

**-జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**
**-జిల్లాలో డీజేలు, అధిక శబ్దం చేసే సౌండ్ సిస్టం లపై పూర్తిస్థాయిలో నిషేధం**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 14 :** గణేష్ నవరాత్రుల సందర్భంగా అధిక స్థాయిలో శబ్ద కాలుష్యాన్ని సృష్టించే డీజేలు, భారీ సౌండ్ సిస్టంల వినియోగం పూర్తిస్థాయి లో నిషేధమని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ స్పష్టం చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు అధిక స్థాయిలో శబ్ద కాలుష్యాన్ని సృష్టించే డీజే లు మరియు సౌండ్ సిస్టంలు పూర్తి స్థాయిలో నిషేధమని ఇట్టి విషయంలో గణేష్ మండప నిర్వహకులు పోలీసుల కు సహక రించాలని సూచించారు. గణేష్ విగ్రహ ప్రతిష్టాపన నుండి మొదలుకొని నిమర్జనం ప్రశాంత వాతావరణంలో పూర్తి అయ్యేలా భద్రత పరమైన అన్ని చర్యలను చేపట్టడం జరుగుతుందన్నారు. పోలీసు వారి యొక్క సూచనలకు అనుగుణ ముగా నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు నడుచుకొని ప్రశాంతముగా గణేష్ నవరాత్రులు పూర్తి అయ్యేలా సహాయ సహకారాలు అందించాలని ఎస్పీ కోరారు. జిల్లాలో ఉన్న రౌడీషీటర్ల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచుతున్నామని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే లేదా ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి రూమర్స్, వదంతులను నమ్మకూడదు అని ఎవ్వరికైన ఎలాంటి సందేహాలు ఉన్న సంబంధిత పోలీసు వారికి లేదా డయల్ 100 కి సమాచారం అందించాలని సూచించారు.

# సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి వినతి

**-వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి**




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 14 :** సింగరేణిలో కార్మికులు అనేక సమస్యలతో సతమతమవు తున్నారు.ముఖ్యంగా ఈ క్రింది సమస్యల సాధనకై తెలంగాణ రాష్ట్ర మినిమం వెజ్ బోర్డ్ చైర్మన్, ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదే శాల మేరకు జిఎం ఆఫీస్ ఎదుట ధర్నా చేయడం జరిగింది.ఇందులో మెడికల్ అటెండెన్స్ రూల్స్ ను మార్చాలి.జులై 31న జరిగిన మెడికల్ బోర్డు లో కార్మిక లోకానికి తీవ్ర అన్యాయం జరిగిందని ఐఎన్టియుసి భావిస్తున్నది అందువలన ఆ బోర్డును రద్దుచేసి తిరిగి నిర్వహించాలని కోరుతున్నాం అని పేర్కొన్నారు.అండర్ గ్రౌండ్లో అన్ఫిట్ అయిన మైనింగ్ స్టాఫ్, ట్రేడ్ మెన్ మరియు ఈపి ఆపరేటర్లకు సర్ఫేస్ లో సూటబుల్ జాబ్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు.ఎన్నో ఏళ్ల నాటి సొంతింటి కలను నిజం చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని కోరు తున్నాం అని డిమాండ్ చేశారు. కార్మికుడి సంవత్సర జీవితంలో మూడు నెలలు ఇన్కమ్ టాక్స్ కట్టడానికే సరిపోతున్నది అందువలన కనీసం అధికారుల లాగా పేర్క్ పై ఇన్కమ్ టాక్స్ను మాఫీ చేయాలని యాజ మాన్యాన్ని కోరారు.సింగరేణిలో రానున్న కొద్ది సంవత్సరాల్లో అనేక భూగర్భ గనులు మూతపడే అవకాశం ఉన్నం దున తక్షణం నూతన గనుల ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.సేఫ్టీ ట్రైపాడ్ సమావే శాలు గత 18 నెలల నుండి జరగక పోవడం వలన రక్షణ విషయంలో వెనుకబడినట్లుగా భావిస్తున్నాం అన్నారు.ఈ మధ్యకాలంలో జరుగుతున్న ప్రమాదాలే దీనికి నిదర్శనం.ఈ ప్రమాదాల నివారణకై వెంటనే సేఫ్టీ ట్రైపాడ్ మీటింగ్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయడం జరుగు తుందని అన్నారు.ఏరియాలో చాలా క్వార్టర్స్ శిథిలావస్థకు చేరినందున వెంటనే నూతన క్వార్టర్స్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం అని స్పష్టం చేశారు.నూతన బదిలీ విధానం కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నందున ఈ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేయడం జరుగుతుందని అన్నారు. మెరుగైన క్యాడర్ స్కీమ్ విధానాన్ని ప్రవేశపెట్టి నూతన ప్రమోషన్ పాలసీని కార్మికుల పక్షాన కోరుతున్నామని అన్నారు.ఏరియా ఆసుపత్రులలో నాణ్యమైన మందులు అందుబాటులో ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం రిఫరల్ సిస్టంను మార్చలని మైన్ యాక్సిడెంట్ అయినప్పుడు యాక్సిడెంట్ కు గురైన కార్మికుడిని ముందుగా డిస్పెన్సరీకి తీసుకువెళ్లడం తర్వాత ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లడం తర్వాత రిఫరల్ చేయడంతో చాలా సమయం వృధా అయి విలువైన ప్రాణాలను కోల్పో తున్నందున ప్రమాదం జరిగిన వెంటనే ఏరియా ఆసుపత్రి నుండే డైరెక్టుగా రిఫరల్ చేసేలా తగు చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేస్తున్నాం అని స్పష్టం చేశారు.35% లాభాల వాటాను వెంటనే ప్రకటించాలని కోరుతున్నాం. ఎన్నో ఏళ్లుగా కార్మికులు ఎదుర్కొం టున్న మారుపేర్ల సమస్యను వెంటనే తీర్చాలని కోరుతున్నాం. పై సమస్యల పరిష్కారానికి తగు చర్యను వెంటనే తీసుకొని సింగరేణి కార్మిక లోకానికి న్యాయం చేయాలని కోరుతున్నాం అని పేర్కొన్నారు.వివిధ కారణాల వలన ఉద్యోగాలను కోల్పోయిన డిస్మిస్డ్ కార్మికులకు మరొక అవకాశం ఇవ్వాలని కోరుతున్నాం అన్నారు. విజిలెన్స్ విభాగంలో దాదాపు 3700 కేసులు పెండింగ్ లో ఉన్నందున కార్మికులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నందున లోక్ అదాలత్ ను ఏర్పాటు చేసి ఈ కేసులను ఒకేసారి పరిష్కరించేలా తగు చర్యలు తీసు కోవాలని కోరుతున్నాం పేర్కొన్నారు. మహిళా కార్మికుల ప్రత్యేక అవసరాల దృశ్య అన్ని గనులు మరియు విభాగాల్లో ప్రత్యేక టాయిలెట్స్ మరియు రెస్ట్ రూమ్ లు ఇతర సదుపాయాలను ఏర్పాటు చేయాలని కోరుతున్నాం అన్నారు.పైన తెలిపిన సమస్యలని త్వరలో పరిష్కరించకపోతే కార్మికులతో కలిసి పోరాటాలకు సిద్ధమవుతామని తెలిపి అనంతరం వినతి పత్రాన్ని ఐఎన్టీయూ నాయకులందరూ కలిసి జిఎం గారికి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐఎన్టిసి కేంద్ర కమిటీ నాయకులు, ఫిట్ సెక్రటరీలు,మైండ్ డిపార్ట్మెంట్ లెవెల్ కమిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ఘనంగా తీజ్ వేడుకలు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 14 :** మండలంలోని పలు తండాల్లో తీజ్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం బాకుర్పల్లి, దేవునిగుట్ట,గుంటపల్లిచెరువు, బుగ్గ రాజేశ్వర, కిష్టూనాయక్తండాల్లోని తీజ్ వేదికల వద్ద తొమ్మిది రోజుల పాటు పెంచిన నారు బుట్టలను తీసుకుని సాంప్రదాయ గీతాలాలపిస్తూ నృత్యాల చేశారు. అనంతరం తండా వీధుల్లో ఆటపాటల మధ్య వెల్లి నారు బుట్టలను నిమజ్జనం చేశారు. ఇక్కడ బంజారా సంఘం మండలాధ్యక్షుడు భూక్యా దేవీలాల్, నాయకులు భూక్యాశంకర్, అజ్మీరా తిరుపతి, గుగులోత్పెంటయ్య, దరావత్ పెంటయ్య, మాలోత్ పూణ్యా, భూక్యాప్రభునాయక్ తదితరులు ఉన్నారు.

## సెల్ టవర్ నిర్మాణం నిలిపివేయాలని

# మాజీ మంత్రికి వినతి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 14 :** ఇళ్ల మధ్య సెల్ టవర్ నిర్మాణం నిలిపివేసేలా కృషి చేయాలని గురువారం కాలనీ వాసులు మాజీ మంత్రి జీవన్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. జగిత్యాల మున్సిపల్ పరిధిలోని 7 వ వార్డులో ఇళ్ల మధ్య సెల్ టవర్ ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారని, రేడియేషన్ ప్రభావంతో ఆరోగ్యం దెబ్బ తింటుందని, సెల్ టవర్ నిర్మాణ పనులు నిలిపివేసేలా కృషి చేయాలని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి కి తెలిపారు. ట్రాయ్ నిబంధనలను ఉల్లంఘిస్తూ సెల్ టవర్ ఏర్పాటు చేస్తున్నారని జీవన్ రెడ్డి విన్నవించు కున్నారు. సానుకూలంగా స్పందించిన మంత్రి జీవన్ రెడ్డి ట్రాయ్ నిబంధన లను విరుద్ధంగా ఏర్పాటు చేసే సెల్ టవర్ నిర్మాణం నిలిపివేసేలా అధికారులకు లేఖ రాస్తానన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా సెల్ టవర్ నిర్మాణం పై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని మాజీ మంత్రి జీవన్ రెడ్డి కాలనీ వాసులకు హామీ ఇచ్చారు.

# జెండా ఎత్తామా, స్వీట్లు పంచామా!

**-స్వాతంత్ర్య, ఘనతంత్ర దినోత్సవాలు జరుపుకోవడం ఇలాగేనా?**
**-స్వాతంత్రోద్యమ చరిత్రను భావితరానికి అందించే చర్యలేవి?**
**-స్వాతంత్ర్య, ఘనతంత్ర దినోత్సవాల ప్రాముఖ్యత తెలియని పరిస్థితి**



**చురకలు, విలేఖరి,వెల్గటూర్, ఆగస్ట్14 :** భారత స్వాతంత్ర్య, ఘన తంత్ర దినోత్సవ వేడుకలు జాతీయతా బావం ఉట్టిపడేలా, బావి తరాల్లో జాతీయోధ్యమ, రాజ్యాంగంపట్ల స్ఫూర్తిని నింపేలా జాతీయపతా క వేడుకలు జరుపుకోవాల్సిన ఆవశ్యకత ఉండగా,ఈ పరిస్థితి కాస్త జెండా ఎత్తామా,జాతీయ గీతంపాడామా, వందనంచేశామ స్వీట్లు పంచామా పనైపోయినట్లు వ్యవహరిస్తున్నారు. ఇలాంటి పరిస్థితిలో బావితరాలు వీటిపై అవగాహన కోల్పోయే పరిస్థితి ఉంది. గతంలో విద్యాలయాల్లో, జాతీయ జెండా ఆవిష్కరణ ఒక పండగ వాతా వరణంలో జరిగేది. విద్యార్థి, యువతలో స్ఫూర్తిని నింపేలా స్వాతంత్రోద్యమం, భారత రాజ్యాంగం పట్ల అవగా హనపెంపొందించేలాసాంస్కృతిక కార్యక్రమాలు,పెద్దల ప్రసంగా లు ఉండేవి బ్రిటీష్ వారు భారత దేశాన్ని హస్తగతం చేసుకున్న తీరు, వారికబంద హస్తాలనుండి భారతదేశాన్ని తిరిగి సాధించు కోవడానికి జరిగిన ఉద్యమ తీరు ను,ఈ ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరుల గాథలను కళ్ళకు కట్టినట్లు జాతీయ పతాకం ఎగురవేసిన అనంతరం వివరించి బావితరాల్లో జాతీయతాబావాన్ని నింపేవారు.ప్రస్తుత పరిస్థితులు మారాయి.పాఠశాల ల్లో స్లొగన్స్,ప్రచ్యాత్య సంగీత నృత్యాలకు మాత్రమే ప్రాదాన్యత నిస్తున్నాయి. స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తి దిశగా పూర్తి స్తాయిలో కార్యక్రమాలు నిర్వహించడం లేదు. ప్రభుత్వ కార్యాలయాలతో పాటు అన్ని చోట్లా ఇదే పరిస్థితి ఉంది. దీని వల్ల బావిభారతం వీటిపై అవగా హన కోల్పోయే పరిస్థితి ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ జాతీయ పండుగల ద్వారా బావితరాల్లో జాతీయత భావం పెంపొందించేలా,స్వాతంత్ర్య, ఘనతంత్ర ప్రాముఖ్యతలను తెలియజేసేలా తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.